# మహాన్యాసములోబోధాయనమహర్షివివరించినసాష్టాంగనమస్కారమంత్రములు– ప్రాముఖ్యతమరియువినియోగము

**రాఘవబొడ్డుపల్లి**

**సంస్కృతముమరియువేదాధ్యయనసంస్థ, శ్రీసిద్ధివినాయకదేవస్థానము, సంజయనగర్, బెంగళూరు - 560094**

వేదములలోబహుస్థానములందుబహువిధములస్తుతిచేయబడుదేవత “రుద్రుడు”. పురాణ, ఇతిహాసాలలోకూడా రుద్రప్రసక్తి మనకు బాగాకనబడుతుంది. ఏకాదశరుద్రులుగా పదకొండు పేర్లతో ఉన్న రుద్రునివర్ణన పురాణ ప్రసిద్ధం. ఇరవైఏడు నక్షత్రాలలో ఒకటైన ఆర్ద్ర నక్షత్రానికి అధిదేవత రుద్రుడే! ‘అభిషేకప్రియశ్శివః’అని ఆర్యోక్తి.భోలా శంకరునికి అభిషేకమంటే అమిత ఇష్టం. రుద్రునికి చేసే అభిషేకాలు ఎన్నో రకాలుగా ఉంటాయి. వాటన్నింటిలోకి అత్యంత ప్రాముఖ్యం కలిగింది మహాన్యాసపూర్వక అభిషేకం. సదాశివుడ్ని అర్చించాలంటే భక్తుడు మందుగా ఆయన అంశగా మారాలి. అప్పుడే ఆయనను పూజించేందుకు అర్హత కలుగుతుంది. అలాంటి అర్హత కేవలం మహాన్యాసం వల్లమాత్రమే కలుగుతుంది.

బోధాయనమహర్షివ్యవస్థచేసినమహాన్యాసప్రక్రియ అంతయువై కమంత్రములనుతంత్రాగమవిధానమునవినియోగపరచుచుశివపరమాత్మునిఉపాసించుటకుతెలుపుప్రక్రియలలోప్రథమమైనది.

సాష్టాంగనమస్కారములుమహాన్యాసపారాయణపంచమన్యాసముఅయినవెంటనేచేయవలసినకృత్యము. అనగారుద్రాభిషేకమునకుముందేజరగవలసినఒకముఖ్యమైన ప్రక్రియ.

శ్రీరుద్రభగవానునకుసాష్టాంగనమస్కారములుచేయువిధానముమహాన్యాసములోఒకఅంతర్భాగముగాబోధాయనమహర్షి విపులముగావివరించినారు.

వీటినేదండప్రణామాలనికూడాఅంటారు.

ఒకకర్రనునేలపైపడవేసినప్పుడుఎలాసాగిలపడిఉంటుందోభగవంతుడిముందుభక్తుడుకూడాదండములాగాప్రణామముచేయడమేదండప్రణామము.

ఈసాష్టాంగనమస్కారములవెనుకఎంతోఅంతరార్థంఉన్నది.

మానవునిశరీరములోనిఎనిమిదిఅవయవములను (భాగములను) నేలకుతాకేవిధముగాప్రణామము (నమస్కారము) చేయటమే “సాష్టాంగనమస్కారము”. ఆఎనిమిదిఅంగములుఇవి - (1) ఉదరము (రొమ్ము), (2) శిరము (తల), (3) చక్షువు (కళ్ళు), (4) మనస్సు, (5) వచస్సు (మాట, నోరు), (6) పాదములు, (7) చేతులు, (8) చెవులు. ఆయాఇంద్రియములతోనమస్కారమనగా, ఆయాఇంద్రియములతోచేయుసకలవ్యాపారములను (అన్నిపనులును) ఆరాధ్యదేవతనుఉద్దేశించి,

ఆదేవతనుప్రీతినొందించుటకేవినియోగించుటఅనిఅర్థము. బోధాయనమహర్షివేదసంహితములనుండిగ్రహించబడినఎ నిమిదిమంత్రములనుపఠించుచు, ప్రతిమంత్రముతరువాతసాష్టాంగదండవత్ప్రణామముచేయవ లెను. మహాన్యాసపారాయణచేసినవారు, విన్నవారు, ఈమంత్రములుఉచ్చరించునపుడుసాష్టాంగనమస్కారప్రక్రియ యందుపాల్గొనవచ్చును. సనాతనధర్మమునందుపంచాంగ, సాష్టాంగమరియుప్రదక్షిణనమస్కారములుముఖ్యమైనవి. స్త్రీలుపంచాంగనమస్కారము, పురుషులుసాష్టాంగనమస్కారముచేయవలెననిసంప్రదాయ ముమరియువిధి. సాష్టాంగనమస్కారముశరణాగతికిచిహ్నము. ఇదిమనలోనిఅహంకారమునుతొలగించి, క్రమముగవినయరూపమునుదాల్చుటకులేకపెంచుటకుదోహద పడును. ఏకాగ్రచిత్తంతోభగవదారాధనకువీలుకలుగుతుంది. దీనిద్వా రాశాశ్వతదైవత్వమార్గముసుగమమగును. పంచభూతాత్మకమైనమానవశరీరముతనలోనిపంచతత్త్వము లచేతపరమేశ్వరునిఆరాధించుటయేఈసాష్టాంగనమస్కార ములయొక్కప్రాముఖ్యత. ఈవ్యాసమునందుసాష్టాంగనమస్కారవేదమంత్రములు, అవిఏఏవేదభాగములనుండిసంగ్రహింపబడినవిమరియుమం త్రభావమువివరించబడినవి.

## || సాష్టాంగనమస్కారమంత్రములు - వేదవిచారణ||

సాష్టాంగనమస్కారమంత్రములువేదములలోవిస్తార ముగాప్రశంసించబడినవి. ఈఎనిమిదినమస్కారమంత్రములుతైత్తిరీయయజుర్వేదీయ సంహితయందుపేర్కొనబడినవిమరియుఖ్యాతిగాంచబడినవి. ఈఎనిమిదిమంత్రములలోతృతీయమరియుసప్తమమంత్రము లుమినహా, మిగిలినఆరుమంత్రములుఋగ్వేదసంహితయందుపేరొ నబ డినవి.

తైత్తిరీయ యజుర్వేదీయ సంహితయందు పేర్కొనబడిన ఈ ఎనిమిది మంత్రములలో మొదటి ఐదు మంత్రములను చతుర్థ కాండము నుండి (నమకం - చమకం పేర్కొనబడిన కాండము), షష్టమ మరియు సప్తమ మంత్రములను ప్రథమ కాండము నుండి, అష్టమ మంత్రమును ద్వితీయ కాండము నుండి, బోధాయనులవారు మహాన్యాస నిర్మాణములో సంగ్రహపరిచిరి.

ఈ మంత్రములు కొన్ని శుక్ల యజుర్వేదీయ సంహితా, అథర్వవేద సంహితా, శతపథ బ్రాహ్మణము, తైత్తిరీయ బ్రాహ్మణము మరియు తైత్తిరీయ ఆరణ్యకమునందు పేర్కొనబడినవి. ఈ వివరములన్నియు ఆ యా మంత్రముల వద్ద తెలిసికొనవచ్చును.

## || సాష్టాంగనమస్కారమంత్రాః||

### ప్రథమమంత్రము

హిరణ్యగర్భస్సమ'వర్తతాఽగ్రే' భూతస్య' జాతఃపతిరేక' ఆసీత్|సదా'ధారపృథివీంద్యాముతేమాంకస్మై' దేవాయ'

హవిషా' విధేమ|| —ఉమామహేశ్వరాభ్యాంనమః— ఉరసానమః

*[ఋగ్వేదసంహితా 10-121-1; తైత్తిరీయయజుర్వేదీయసంహితా 4-1-8; 4-2-8; శుక్లయజుర్వేదీయసంహితా 13-4; 23-1; 25-1; తైత్తిరీయఆరణ్యకము 10 ప్ర., 1 అను.]*

భావము:సకలప్రాణిసమూహసృష్టికినిఆదియందేబ్రహ్మాండము అనుగర్భమునందుశిశువుఅనదగుబ్రహ్మనామకుడగుఆదిప్రజా పతిఉండెను.

అతడుపుట్టుకతోనేసకలవిశ్వమునకునుతానేఏకైకాధిపతిఅ య్యెను.

అతడేఈభూలోకమునుఆద్యులోకమునుఅంతరిక్షలోకమును కూడతనశక్తితోధరించెను.

అట్టిఏకైకమహాతత్త్వమునుఉద్దేశించిహవిస్సులతోయజనము చేయుదుము.

## ద్వితీయమంత్రము

యఃప్రా'ణతోని'మిషతోమ'హిత్వైకఇద్రాజాజగ'తోబభూవ' |యఈశే' అస్యద్విపదశ్చతు'ష్పదఃకస్మై' దేవాయ' హవిషా' విధేమ||—ఉమామహేశ్వరాభ్యాంనమః— శిరసానమః

*[ఋగ్వేదసంహితా 10-121-3; తైత్తిరీయయజుర్వేదీయసంహితా 4-1-8; శుక్లయజుర్వేదీయసంహితా 23-3; 25-11; అథర్వవేదసంహితా 4-2-2; తైత్తిరీయఆరణ్యకము 10 ప్ర. 1 అను.]*

భావము:ఏపరమేశ్వరుడుఈవిశ్వమునందుశ్వాసించునది యు,

రెప్పపాటుకలదియుఅగుసకలప్రాణిసమూహమునకునుతన మహిమతోతానొక్కడేరాజుగానున్నాడో,

ఈకనబడుతున్నరెండుకాళ్ళు,

నాలుగుకాళ్ళప్రాణులసమూహమునకునుఅధిపతియో,

అటువంటిఏకైకతత్వముఅగుప్రజాపతినిఉద్దేశించిహవిర్ద్రవ్య ముతోయజ్ఞరూపునిగాఆరాధనమునుఆచరించెదము.

## తృతీయమంత్రము

బ్రహ్మ' జజ్ఞానంప్ర'థమంపురస్తాద్విసీ'మతస్సురుచో' వేనఆ'వః|సబుధ్నియా' ఉపమాఅ'స్యవిష్ఠాస్సతశ్చయోనిమస'తశ్చవివః' ||— ఉమామహేశ్వరాభ్యాంనమః— దృష్ట్యానమః

*[తైత్తిరీయయజుర్వేదీయసంహితా 4-2-8; శుక్లయజుర్వేదీయసంహితా 13-3; అథర్వవేదసంహితా 4-1-1; 5-6-1]*

భావము:సర్వజగత్సృష్టికినిముందేఆవిర్భవించియున్నదియు,

స్వయంప్రకాశమునుఅగురుక్మ (ప్రకాశమానరూపముకల) తత్వమగుఅగ్ని (రూపపరతత్త్వము) అత్యంతబృహత్పరిమాణముకలది.

దానినిదృశ్యతత్త్వములలోసూర్యునితోపోల్చిభావనచేయవచ్చు ను.

ప్రకాశమానుడగుసూర్యుడుప్రతియొకదిగ్దిగంతమునందును దానిచివరిఅవధివరకునుతనశోభనకాంతులనుప్రసరింప, వ్యాపింపచేయుచుండును.

ప్రతియొకపదార్థమునుతనప్రకాశముతోకప్పివేయుచుండును. అతడుస్థూలప్రపంచమందలిసర్వమునకుఆశ్రయముగాపృథివి యందుఉండుప్రతియొకద్రవ్యమును, ఆద్రవ్యమురూపముకలదిఅయిననుకాకున్నను, స్పష్టముగాకనబడునట్లుచేయుచుండును. సర్వజగన్మూలమునుస్వయంప్రకాశమునుఅగురుక్మనామకబృహత్తత్త్వముకూడాఇట్టిదేఅనిఎరుగవలయును.

## చతుర్థమంత్రము

మహీద్యౌః పృ'థివీచ'
నఇమంయజ్ఞంమి'మిక్షతామ్|పిపృతాంనో'భరీ'మభిః||—
ఉమామహేశ్వరాభ్యాంనమః—మనసానమః

*[ఋగ్వేదసంహితా 1-22-13; తైత్తిరీయయజుర్వేదీయసంహితా 3-3-10; 4-2-9; శుక్లయజుర్వేదీయసంహితా 8-32; 13-32]*

భావము:పూజ్యములగుభూలోకద్యులోకములుమాఈయజ్ఞమునునిర్వర్తించుగాక! మమ్ములనుమావివిధములగుఅభీష్టకామితఫలములతోనింపుదురుగాక.

## పంచమమంత్రము

ఉప' శ్వాసయపృథివీముతద్యాంపు'రుత్రాతే'
మనుతాంవిష్ఠి'తంజగ'త్|సదు'న్దుభేసజూరిన్ద్రే'ణదేవైర్దూరాద్దవీ'
యోఅప'సేధశత్రూన్' ||—ఉమామహేశ్వరాభ్యాంనమః—వచసానమః

*[ఋగ్వేదసంహితా 6-47-29; తైత్తిరీయయజుర్వేదీయసంహితా 4-6-6; శుక్లయజుర్వేదీయసంహితా 29-55; అథర్వవేదసంహితా 6-126-1]*

భావము:ఓదుందుభివాద్యమా! భూలోకద్యులోకములకునీధ్వనితోశాంతినికలిగించుమా! ఈలోకములందలివివిధములగుస్థిరచరప్రాణులన్నియునీబహువిధధ్వనినివినిఅవగతమునుగాచేసికొనుగాక! ఇట్టిగొప్పదానవునుఇంద్రునితోఇతరదేవతలతోసమానానుభవముకలదానవునుఅగునీవు, మాశత్రువులనుసాధారణములగుఅన్నిదూరములకంటెనుమిక్కిలిదూరముగాతొలగించుమా!

## షష్టమమంత్రము

అగ్నే'నయ' సుపథా' రాయేఅస్మాన్
విశ్వా'నిదేవవయునా'నివిద్వాన్|యుయోధ్య'స్మజ్జు'హురాణ
మేనోభూయి'ష్ఠాంతేనమ' ఉక్తింవిధేమ||—
ఉమామహేశ్వరాభ్యాంనమః—పద్భ్యాంనమః

*[ఋగ్వేదసంహితా 1-189-1; తైత్తిరీయయజుర్వేదీయసంహితా 1-1-14; 1-4-43; శుక్లయజుర్వేదీయసంహితా 3-36; 7-43; 40-16; తైత్తిరీయబ్రాహ్మణము 2-8-2; శతపథబ్రాహ్మణము 14-8-3; తైత్తిరీయఆరణ్యకము 1-8-8]*

భావము:స్వయంప్రకాశతత్త్వమగుఅగ్నీ! సకలమార్గములనుఎరిగిననీవుమమ్ములనుధనప్రాప్తికైఉపయోగించుమార్గములన్నిటిలోఉత్తమమగుమార్గముననేనడుపుమా!

వక్రములగుసకలపాపములనుమానుండిదూరముచేయుమా!

నిన్నుఉద్దేశించిమేముచాలవిశిష్టములగునమస్కారమునుపు

నఃపునఃచేయుచున్నాము.

## సప్తమమంత్రము

యాతే' అగ్నే రుద్రి'యాతనూస్తయా'

నఃపాహితస్యా''స్తేస్వాహాయాతే'

అగ్నేఽ యాశయార'జాశయాహా'రాశయాతనూర్వర్

షి'ష్ఠాగహ్వరేష్ఠోఽ గ్రంవచోఅపా'వధీంత్వేషంవచోఅపా'వధీగ్

స్వాహా''||—ఉమామహేశ్వరాభ్యాంనమః—కరాభ్యాంనమః

*[తైత్తిరీయయజుర్వేదీయసంహితా 1-2-11; చూ.శు. సంహితా 58]*

భావము:ఓఅగ్నీ! నీక్రూరమగుశరీరముతో,

రూపముతోమమ్ములనుహింసింపకుము.

దీనితోమమ్మురక్షించుము.

నీఆరూపమునకుహవిస్సునుఅర్పించుచున్నాము.

దానినిచక్కగాహుతమునుగాచేసికొనిఆనందించిమమ్ములను

అనుగ్రహించవలసినది. నీఅయో (ఇనుముచే) నిర్మిత-

రజతనిర్మిత-హిరణ్యనిర్మిత-శరీరములుచాలప్రాచీనములును,

చాలగంభీరములునుఅయియున్నవి.

వానితోనీవుమాశత్రువులుమావిషయమునఉపయోగించుక్రూ

రవచనమును, అప్రియవచనమునునశింపచేయుము.

అట్టినీకుఇదిగోహవిస్సునుఅర్పించుచున్నాను.

అదిచక్కగాహుతమగుగాక!

## అష్టమమంత్రము

ఇమంయ'మప్రస్తరమాహిసీదాఙ్గి'రోభిఃపితృభి'

స్సంవిదానః|ఆత్వామన్త్రాః''

కవిశస్తావ'హన్త్వేనారా'జన్హవిషా' మాదయస్వ||—

ఉమామహేశ్వరాభ్యాంనమః—కర్ణాభ్యాంనమః

*[ఋగ్వేదసంహితా 10-14-4; తైత్తిరీయయజుర్వేదీయసంహితా 2-6-12; అథర్వేదసంహితా 18-1-60]*

భావము:యమా!

అంగిరులనబడుపితరులతోకలిసిఏకత్వమునందిఉండువాడా!

మేముమిగులవిస్తరించినఈయజ్ఞస్థానమునుఉద్దేశించివచ్చి

కూర్చుండుము.

అందుచేతఇచటపండితులగుఋత్విజులచేపఠింపబడుమంత్ర

విశేషములునిన్నుఆవహించుగాక. రాజా! అగ్నీ!

నేనుఇచ్చుఈహవిస్సులతోనీవుఆనందించుచుమమ్ములనుకూ

డఆనందపరచుమా.

## ఇతిసాష్టాంగనమస్కారః

శ్లో||సాష్టాంగంప్రణమేచ్ఛంభుం—భక్తిశ్రద్ధాసమన్వితః||

ఉరసాశిరసాదృష్ట్యా—మనసావచసాతథా|

పద్భ్యాంకరాభ్యాంకర్ణాభ్యాం - ప్రణామోఽష్టాంగఉచ్యతే||

భావము:సాధకుడుభక్తిశ్రద్ధాసమన్వితుడగుచుదేవతాసార్వభౌ

ముడగురుద్రభగవానునికిసాష్టాంగముగాఉదరముతో -

**శిరముతో - దృష్టితో - మనస్సుతో - మాటతో - పాదములతో - కరములతో - కర్ణములతో— ఇట్లుప్రణామమునుఎనిమిదిఅవయవములతోచేయవలెననిబో ధాయనమహర్షివ్యవస్థచేసినమహాన్యాసమునందుప్రసిద్ధిగాంచినది.**